


# వాస్తవానికి మరోవైపు

- లక్ష్మీభారతి రెడ్డి

**"నువ్వింత మోసగాడివనుకోలేదు చంద్రం? నన్ను ప్రేమించినట్లు నటించి, ఆ..ఆ.. అవసరం తీరిపోయాక ఇప్పుడు నీకు నాకు సంబంధం లేదంటావా? కడుపులో పెరుగుతున్న ప్రేమ ప్రతిరూపానికి నీకు ఎలాంటి సంబంధమూ లేదంటావా? ఆ భగవంతుడు నిన్ను క్షమించడు. నా ఉసురు నీకు తప్పక తగులుతుంది!" భోరున ఏడుస్తూ అంది నిరజ.**

"యూ ఫూల్.. ఇదంతా మెలో డ్రామానే పిచ్చిదానా. నీలో ఏం చూసి ప్రేమించానని? అందం.. అందుకే ఆ అందాన్ని అనుభవించాను. ప్రేమించిన వాళ్ళంతా పెళ్ళి చేసుకుంటూ పోతే, ఈ పాటికి నాకు వంద పెళ్ళిళ్ళు, రెండొందల మంది సంతానం కలిగుండాలి. రభస చెయ్యక నోర్మూసుకుని వెళ్ళు" కఠినంగా అన్నాడు చంద్రం.

చంద్రం నీరజను ప్రేమించానన్నాడు. అది నిజమని నమ్మి తనని తాను అతని చేతుల్లో కోల్పోయింది నీరజ. అవసరం తీరిపోయింది. పొందాలనుకున్నది పొందాడు చంద్రం. నీరజ నెల తప్పినప్పుడే చంద్రానికి విషయం చెప్పింది. ఇదిగో.. అదిగో.. రేపో.. మాపో.. పెళ్ళంటూ ఇంకొంత కాలాన్ని గడిపి, తీరా నీరజ నిలేసేసరికి చేతులెత్తేశాడు చంద్రం.

ఇప్పుడామె నాలుగో నెల గర్భిణి.

డాక్టర్లను సంప్రదిస్తే అబార్షన్ వీలు కాదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో నవమాసాలు మోసి ఓ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చి, మురిపాలే కాదు తొలి చనుపాలనూ ఇవ్వకుండా ఆ బిడ్డను ఓ కుప్పతొట్టికి కానుకగా సమర్పించింది.

❋ ❋ ❋

భుజాన గోనెసంచి వేసుకుని ఫుట్‌పాత్‌పై ఈల వేసుకుంటూ అటూ ఇటూ చూస్తూ నడుస్తున్నాడు జోగయ్య. అటు నడుస్తున్నవాడల్లా ఒక్కసారిగా ఆగిపోయి చెవులు రిక్కించాడు. దూరంగానున్న ఓ కుప్పతొట్టిలో నుండి పసిబిడ్డ ఏడుపు వినిపిస్తోంది.

పరుగున కుప్పతొట్టిని చేరుకుని తొంగి చేశాడు. పండంటి మగబిడ్డ. ఆరీ ఆరని రక్తం వంటినిండా ఉండటం వల్ల ఈగలు మూగుతున్నాయి. ఆ బిడ్డను చూస్తే అరగంటో.. ఓ గంట క్రితమే పుట్టినట్టు అనిపిస్తోంది. జోగయ్య మహదానందపడి చుట్టూ కలియ చూశాడు. ఎవరూ తనని గమనించలేదనే నిర్థారణకు వచ్చాక ఆ కుప్పతొట్టిలోని బిడ్డను చేతుల్లోకి తీసుకున్నాడు. అతనికిప్పుడు చెప్పలేనంత ఆనందంగా ఉంది. కొందరికి డబ్బో బంగారమో దొరికితే ఆనందం. కానీ జోగయ్యకు మాత్రం అనాథపిల్లలు దొరికితే సంతోషం. వాళ్ళు అతని వ్యాపారానికి పెట్టుబడులు. ఆదాయ వనరులు.

వడివడిగా నడిచి ఇల్లు చేరాడు జోగయ్య. తలుపులు మూసి గడియపెట్టి "ఓసే రాములమ్మా!" అని గట్టిగా అరిచాడు. ఓ పదేళ్ళ పాప పరుగున వచ్చి అతని ముందు నిలుచుంది.

"ఇదిగో బిడ్డ! రేపట్నుంచి ఈ బిడ్డే నీ బొచ్చెలో చిల్లర వర్షం కురిపిస్తాడు. ఈ బిడ్డను తీసుకుని వీధుల్లో అడుక్కోవాలి. ఎలాగంటే.. అయ్యా.. అమ్మా .. దయగల ధర్మ ప్రభువులూ.. మా అమ్మ నిన్ననే వీడ్ని కని పోయింది. పిల్లాడు పాలు లేక ఏడుస్తున్నాడు. పావలో, పరకో ధర్మం చెయ్యండి బాబూ!" అంటూ అడుక్కోవాలి. ఏడవకపోతే అప్పుడప్పుడూ తొడపెట్టి గిల్లుతుండు ఏడుస్తాడు.. అర్థమైందా? రోజుకు ఏభై రూపాయలు తగ్గకుండా తేవాలి. వాడికి నీళ్ళు పోయకు.. తల దువ్వకు.. ముఖానికి పౌడరు గట్రా రాయకు. అచ్చు అమ్మ చచ్చి ఆలనా పాలనా లేనివాడిలా కనిపించాలి" గుక్క తిప్పుకోకుండా చెప్పి ఆపై ఊపిరి పీల్చుకున్నాడు జోగయ్య.

సరేనంది రాములమ్మ పాపం. ఆ పాప మాత్రం ఏం చేస్తుంది? జోగయ్య చెప్పినట్లు

చేసి డబ్బులు తీసుకురాకపోతే చచ్చేట్టు కొడ్తాడు. ఇక ఆ రోజుకి అన్నం నీళ్ళు మృగ్యం. ఎవరి పాపాలకు ప్రతిరూపాలుగానో.. ఏ కోరికల కొలిమి సెగల్లో వాడిన లేత గులాబీలుగానో తన వారెవరో తెలీని దురదృష్ట వంతులుగానో జానెడు గుడ్డ, పిడికెడు తిండి కోసం కన్నీరు కారుస్తూ చావలేక బ్రతుకుతున్న వాళ్ళు ఏ సుఖాల అడ్రస్సూ తెలీనివారు...

❊ ❊ ❊

రాత్రి తొమ్మిది గంటల సమయంలో జోగయ్య మందుమత్తులో ఉన్నాడు. అతనికెదురుగా పదిమంది పిల్లలు నిలుచుని ఉన్నారు.

"నువ్వు రారా బుడ్డోడా!" జోగయ్య పిలిచాడొకణ్ణి.

బ్రతికున్న అస్థిపంజరానికి ప్రత్యేక ప్రతినిధిలా వాడు ముందుకొచ్చాడు. బొడ్డు కోసి ఏ పేరూ పెట్టలేదు వాడి తల్లి. తొలి ఏడుపు, తొలికంటి తెరుపు అన్నీ కుప్పతొట్టిలోనే జరిగాయి. అలాంటి వీరికి తనకు తోచిన పేర్లు పెట్టి పిలుస్తుంటాడు జోగయ్య.

"ఎంతొచ్చిందిరా డబ్బు?" తూలుతూ అడిగాడు జోగయ్య.

"ముప్పై రూపాయలన్నా" భయం భయంగా సమాధానం చెప్పాడు బుడ్డోడు.

"ఏం ఎందుకంత తక్కువొచ్చింది?"

"ఇవాళ ఆర్.టీ.సీ. బస్సువాళ్ళు స్ట్రయికట. ప్యాసింజర్లు పెద్దగా బస్టాండులో లేరు"

"ఏడవలేకపోయావూ?" అని వాడి నెత్తిమీద మొట్టి చిల్లర తీసుకున్నాడతను.

"నీ సంగతేంట్రా పొట్టోడా?" మరొకడి వైపు చూస్తూ అడిగాడు.

"పాతికన్నా" వాడి సమాధానం పూర్తి కాక ముందే ఈడ్చి డొక్కలో తన్నాడు జోగయ్య.

"అమ్మా!" అంటూ వాడు కిందపడి బాధగా మూలిగాడు.

"అమ్మా! అదెక్కడుందిరా ఆ..?" అదే నీకుండుంటే నువ్వు నా పాలిట ఎలా పడ్తావురా? ఎదవ సన్నాసి.. నిన్న పది.. ఇవాళ పాతిక రేయ్ రేపు యాభైగానీ తేకపోయావో చంపేస్తా" గుడ్లురుముతూ గద్దించాడు జోగయ్య.

పెనుతుఫానుకు వణికే చిగురుటాకులా జగజగా వణికిపోయాడు వాడు. అందరి వంతూ అయ్యాక ఆఖరి వంతు చిన్నారిది.

"నువ్వెంత తెచ్చావే చిన్నారీ?"

## రాచబాట



శ్రీలతోడ జెలిసి సింగారమొలకించు
భారత భూమియందు ప్రభవమంది
తల్లి ఋణము తీర్చ తనయుడా
లేలెమ్ము
రాచబాట గంగరాజు మాట
పచ్చనోట్లు జూపి పదిమంది చేబట్టి
శాసనాల సభకు సామిచేసి
దొంగ ఓట్లు గుంజి దొరలౌదురీ వేళ
రాచబాట గంగరాజు మాట
పసుపు గుడ్డ కట్టి పలుమారు
ప్రార్థించి
పంచలందు నిల్చి సంచి విప్పి
కొంతకొంత ధనము కోరినట్లిత్తురే
రాచబాట గంగరాజు మాట
కండబలం జూపి కనికరమ్మును
మాని
రంగునోట్లు జూపి హంగుమీద
దొంగ ఓట్లు గుంజి
దొరలౌదురీవేళ ॥రాచ॥
పంచె కట్టు కట్టి పదిమంది చేబట్టి
శాసనాల సభకు సామిజేసి
తనదో సీటు గెల్వ తలసూపు
గర్వమ్ము ॥రాచ॥
మంత్రివరుల మాట మంచిదై
రాణించు
పేదవాని పలుకు పెదవి చేటు
కాని పేద ఓటు కలిమి మంత్రికి
నేడు ॥రాచ॥

- గంగరాజు మోహన్‌రావు

"ఏమీ తేలేదన్నా! ఎవరూ డబ్బెయ్యలేదు" ఏడుస్తూ అంది చిన్నారి.

"ఎవరూ వెయ్యలేదా? అదేంటబ్బా? అవును ఈ రోజు డ్యూటీ రైల్వేస్టేషన్లో కదా? అక్కడ అడుక్కున్నావా? లేక ఎంగిలిస్తరాకుల్లోని మెతుకులు ఏరుకుని తిని, ఎంచక్కా ఆడుకుని వచ్చావా?" అంటూ చిన్నారి చెవిని బలంగా మెలిపెడ్తూ హూంకరించాడు జోగయ్య.

ఏకధాటిగా ఏడుస్తోంది చిన్నారి.

"లేదన్నా! అడుక్కున్నాను. ఎందరో కాళ్ళపై బడ్డాను. కానీ ఎవరూ డబ్బెయ్యలేదన్నా"

"ఓహో అలాగా? కారణం ఏమై ఉంటుం దబ్బా? ఆ.. అర్థమైందే చిన్నారీ.. నీ ఒంట్లో అన్నీ సక్రమంగా ఉండటంతో నీ బొచ్చెలో భిక్షం పడలేదు. అదే నీలో ఏదో ఓ శరీరభాగం లేకపోతే ఇక డబ్బులే డబ్బులు" అని పక్కనున్న ఇనుప రాడ్‌తో చిన్నారి ముంజేతిపై బలంగా మోదాడు జోగయ్య.

చిన్నారి నోటినుండి భయంకరమైన కేక వెలువడింది. అలవికాని వేదనతో, బాధతో కిందపడి గిలగిలా కొట్టుకుంటోంది.

"రేయ్ అందరూ ఇలా రండ్రా" పిల్లలందర్నీ చూస్తూ గర్జించాడు జోగయ్య.

క్షణం క్రితం చిన్నారికి అతను వేసిన శిక్షను కళ్ళారా చూసినవాళ్ళంతా వణుకుతూ జోగయ్య ముందుకొచ్చి నిలబడ్డారు.

"అంతా జాగ్రత్తగా వినండి. తెల్లారితే గంగమ్మ జాతర మొదలౌతోంది. కనుక మీరంతా రేపట్నుంచి అక్కడే అడుక్కోవాలి. ఏ చెట్టు నీడో చూసి కూర్చోకుండా తిరుగుతూ అడుక్కోవాలి. నేనంతా గమనిస్తుంటాను" అని ఓ చిన్నారివైపు చూశాడు జోగయ్య.


ముంజేతి కీళ్ళూడి సగం విరిగి రబ్బరు తాడులా వేలాడుతోంది. బతుకుకు భరోసా లేనప్పుడు బిక్క ప్రాణాలు బిక్కు బిక్కు మంటూ ఒక్క మెతుకు కోసం వెంపర్లాడుతున్నప్పుడు దారి తెన్ను లేని జీవితాలకు తెల్లారుతోం దంటేనే భయం.

చావలేక, రాక ప్రతిక్షణం చస్తూ బ్రతుకుతూ జీవిత పయనం.

❊ ❊ ❊

గంగమ్మ జాతర అట్టహాసంగా మొదలైంది. ఎవరి కలలో గంగమ్మవారు కన్పించి మూగజీవాల బలిమ్మని కోరారోగానీ వందల కొద్దీ కోళ్ళు, మేకలూ తెగుతున్నాయి. జోగయ్య తాలూకు పదిమంది పిల్లలు పది రకాలుగా అడుక్కుంటున్నారు. రాములమ్మ ఆ పసికందుని ఎర్రటి ఎండలో పడుకోబెట్టి జోగయ్య చెప్పినట్లుగానే అరుస్తూ ఏడుస్తోంది. ఎండ దెబ్బకు అప్పుడప్పుడూ రాములమ్మ తొడపెట్టి

## చంద్రుడి ముందు తారలు బలాదూరా!



చంద్రుడి పక్కన నక్షత్రాలు అల్పమైన మినుకు మినుకు తారలుగా కనిపిస్తాయి. వేలాది చుక్కల ముందు చంద్రుడు దేదీప్యమానంగా వెలిగిపోతూ ఉంటాడు.

అలా కనబడే అల్ప నక్షత్ర ప్రకాశము వాటి నిజమైన ప్రకాశంగా భావించకూడదు. అత్యంత కాంతివంతమైన నక్షత్రం అనంత దూరంలో ఉన్నపుడు దాని ప్రకాశం తక్కువగానే కనబడుతుంది. దగ్గర నక్షత్రాలు కాంతివంతంగా కనబడతాయి.

రోహిణి నక్షత్రం కన్నా సూర్యుడు మనకి 4 కోట్ల రెట్లు ప్రకాశవంతంగా కనబడతాడు. రోహిణి వృషభరాశిలో ఉంది. అయితే సూర్యుడు కేవలం 8 నిమిషాల 16.6 సెకన్ల దూరంలో ఉన్నాడు. కాని రోహిణి 53 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. వాస్తవానికి రోహిణి సూర్యునికంటే 100 రెట్లు కాంతివంతమైనది.

అదేవిధంగా కెనోపస్ (అగస్త్యుడు) తార ఉంది. దక్షిణ దిక్కుగా కనబడుతుంది. ఇది రెండవ అతి ప్రకాశవంతమైన తార (దృశ్యప్రకాశం). సిరియస్ అత్యధిక ప్రకాశవంతమైన తార. సామాన్య కంటికి సిరియస్ (సుమారు పశ్చిమ దిక్కున పై భాగంలో ఉంటుంది) కెనోపస్ కన్నా రెట్టింపు కాంతితో మెరిసిపోతూ ఉంటుంది. కాని సిరియస్ 8.7 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. కెనోపస్ 100 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. కెనోపస్ నిజప్రకాశం సిరియస్ కన్నా చాలా ఎక్కువ.

(కాంతి సెకనుకు మూడు లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది సంవత్సరానికి? అదే కాంతి సంవత్సరం. ఇది కాలం కాదు. దూరం. 94 తరువాత 11 సున్నలు).

**– జమ్మి కోనేటిరావు**

గిల్లడంవల్ల ఆ బిడ్డ 'కేర్ కేర్' మని ఏడుస్తోంది.

"ఓ బాబూ! ఎందుకయ్యా ఏడుస్తావు? అమ్మకోసమా? అమ్మ చెప్పని కమ్మని కథల కోసమా? పాలకోసమా? మురిపాలకోసమా? లోకంలో ఏకాకిని చేసిన నాన్న కోసమా? నువ్వు అడ్డని ఓ ఆడది.. నాదే బాధ్యత కాదని ఓ మగాడు నిన్ను నిర్లక్ష్యం చేసినందుకు నిరసనగా ఏడుస్తున్నావా? నా తప్పేమిటని నిలదీస్తున్నావా? జో అచ్చుతానంద జోల పాటలు నీకు లేవు.. ఆదమరచి నిద్రపోయేందుకు ఊయల ఊసే లేదు ఊరుకోవయ్యా.."ఆ దృశ్యం చూసిన ప్రతివారూ రూపాయో, అర్ధరూపాయో ఆ బిడ్డపై విసురుతున్నారు.

చిన్నారి వేలాడుతున్న చేతితో బాధగా ఏడుస్తూ తిరుగుతోంది. ఆ ఏడుపులో నటన లేదు.

పైపైన ఉండి అంతా గమనిస్తున్నాడు జోగయ్య.

రాత్రికి అందర్నీ జమ చేయడం వచ్చింది. తీసుకోవడం మామూలే. వారం రోజుల జాతర అతనికి బాగానే ముట్టజెప్పింది. జాతర ఆఖరి రోజు.

"ఇవాళే జాతర ఆఖరి రోజు. ఎంత ఎక్కువ సంపాదిస్తారో చూడాలి. ఈ వారం రోజుల్లో నేను గమనించిందేమిటంటే అందరికన్నా రాములమ్మ, చిన్నారి సంపాదనలే ఎక్కువున్నాయి. రాములంటే బిడ్డని ఆసరాగా చేసుకుని సంపాదించింది. దీన్నిబట్టి చూస్తే మీ అందరి శరీరాల్లో అన్ని భాగాలు సక్రమంగా ఉండటం కంటే ఏదో ఒక భాగం కోల్పోతేనే బాగా లాభిస్తుంది అని ఓ పెద్ద చెక్కదుంగను తీసుకుని ముందుగా పొట్టోడి మోకాలుపై బలంగా మోదాడు.

'ఫట్'మని విరిగింది వాడికాలు. కెవ్వుమన్నాడు వాడు.

అప్పుడొచ్చింది తెగింపు ఆ పిల్లల్లో..

తెగింపు లేని జీవితాలకు విముక్తి ఉండదు. ఎన్నాళ్ళీ బానిస భిక్షగాళ్ళ బతుకు అనిపించింది వారికి. జోగయ్య దుంగతో మరొకడి మీదికి దాడి చేయబోయాడు.

చైతన్యానికి ప్రతీకలుగా అంతా ఒక్కసారి కదిలి జోగయ్యను చుట్టుముట్టి కింద పడేశారు.

నిస్సత్తువలోనూ ఉవ్వెత్తున పుట్టే సత్తువే చైతన్యం!

కిందపడ్డ జోగయ్య చేతుల్ని ఇద్దరు పట్టుకున్నారు. మరో ఇద్దరు చెరో కాలూ కదలకుండా పట్టుకున్నారు. ఒకడు జోగయ్య చాతీపై కూర్చుని ముఖం మీద మోదసాగాడు. అప్పుడు కదిలింది చిన్నారి కల్కి అవతారంలా? జోగయ్య ప్రసాదించిన అంగవైకల్యాన్ని చూసుకుంటూ మూలనున్న గాజు సీసాను తీసుకుని ఫట్‌మని గోడకేసి కొట్టింది. సగం విరిగిన గాజు సీసా కత్తిలా తయారైంది. తిరగబడాలేగానీ పువ్వైనా పిడిబాకు కాగలదు.

వింటినుండి వెలువడ్డ శరంలా జోగయ్యను సమీపించి కసినంతా గాజు సీసాలో నింపి, శక్తికొద్దీ అతని పొట్టలో పొడిచింది. రక్తం ఫౌంటెన్లా చిమ్మింది. గావుకేక పెట్టాడు జోగయ్య. మరు నిముషంలో అతని ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.

ఎప్పుడో నరకాసురుడు చంపబడితే ఈ లోకం ఇప్పటికీ జరుపుకుంటోంది దీపావళి. అలాగే జోగయ్య మరణంతో ఆ పదిమంది పిల్లల బ్రతుకుల్లో రానుంది నిత్యనూతన రంగుల దీపావళి. ఇక నుంచి వారినెవ్వరూ హింసించలేరు. నియంత్రించలేరు. శాసించ లేరు. చీకటి నుంచి వెలుగులోనికి వెలుగు నుంచి ప్రపంచంలోకి నేటి నుండి రేపటిలోకి కదిలారు ఆనందంగా ముందుకు అందరూ. ✻

